GITAM
(DEEMED TO BE UNIVERSITY)
(Estd. u/s 3 of the UGC Act, 1956)
VISAKHAPATNAM * HYDERABAD * BENGALURU
NAAC accredited with A+ Grade

గీతం డీమ్డ్
విశ్వవిద్యాలయం
విశాఖపట్నం

# రైతులో 'పరకాయ ప్రవేశం చేసినప్పుడే' టెక్నోఫార్మింగ్ విజయం

## గీతం కార్నివాల్ వర్క్‌షాప్‌లో ఆదర్శరైతు డాక్టర్ రెడ్డి

వ్యవసాయ రంగంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాలంటే ముందుగా రైతులో పరకాయ ప్రవేశం చేయాలని వ్యవసాయం పట్ల వారికి గల అవగాహన, పంటల దిగుబడి, రాబడి, ఎరువుల వాడకం, నీటి లభ్యత, వ్యవసాయ రుణాలపై వారి ఆలోచనలను, ఆర్థిక పరిస్థితిని అర్థం చేసుకుని 'టెక్నోఫార్మింగ్' చేపట్టాలని హైదరాబాద్ ఐఐటిలో ప్రొఫెసర్ ఉద్యోగాన్ని వదలుకుని వ్యవసాయరంగంలో ప్రయోగాలు చేపడుతున్న డాక్టర్ శ్యామసుందర్ రెడ్డి పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో జరుగుతున్న జాతీయ స్థాయి సాంకేతిక యువజనోత్సవం 'గుసాక్ కార్నివాల్-2018' లో బుధవారం 'టెక్నోఫార్మింగ్' వర్క్‌షాప్‌లో ఆయన ప్రసంగించారు. తనను తాను మొక్కల వైద్యుడిగా పిలిపించుకోవడానికి ఇష్టపడే డాక్టర్ రెడ్డి తెలంగాణా జిల్లాలలో పది సంవత్సరాల కిందటే మొబైల్ ఫోన్‌ల ద్వారా వ్యవసాయ క్షేత్రాల నుంచి సమాచారాన్ని సేకరించి ఏ విధంగా విశ్లేషించింది వివరించారు. హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో అయిదు ఎకరాలలో తాను నెలకొల్పిన 'సస్యశ్యామల కృషి వనం' ద్వారా చేసిన ప్రయోగాలను తెలియజేశారు.

భూసంరక్షణ, నీటి నిల్వలు, ఆర్గానిక్ ఫార్మింగ్ పై తాను నిర్వహించిన కోర్సులకు ఐటి రంగంలో పనిచేస్తున్న నిపుణులు ఆకర్షితులు కావడం ఆశ్చర్యపరిచిందన్నారు. ప్రస్తుతం రెండు వేల మంది ఐటి నిపుణులు 'ఐటి ఫార్మర్స్ గ్రూప్' గా ఏర్పడి ఖాళీ సమయంలో వ్యవసాయం చేయడం ద్వారా ప్రయోగాలు చేస్తున్నారని డాక్టర్ రెడ్డి వెల్లడించారు. తన దృష్టిలో అమెరికాకు వెళ్ళి చదవడం కంటే అనకాపల్లి వెళ్ళి మన రైతులకు సహాయపడే విధంగా విజ్ఞాన్ని పెంచుకోవడం అత్యుత్తమమైన మార్గమని భావిస్తున్నట్లు తెలిపారు.

**గీతం విద్యార్థులకు 'గూగుల్ క్రౌడ్ సోర్స్' అవకాశం**

ప్రఖ్యాత కంపెనీ గూగుల్ తాను చేపట్టిన 'గూగుల్ క్రౌడ్ సోర్స్' లో చేరాల్సిందిగా గీతం విద్యార్థులకు విజ్ఞప్తి చేసింది. గూగుల్ భారతీయ వ్యవహారాల విభాగం (క్రౌడ్ సోర్స్) నిపుణుడు మహ్మద్ నవాజుద్దీన్ బుధవారం తేది: 14-03-2018 న జరిగిన 'గూగుల్ వర్క్‌షాప్' లో విజ్ఞప్తి చేశారు. దేశంలోని 55 విశ్వవిద్యాలయాల విద్యార్థులకు 'గూగుల్ క్రౌడ్ సోర్స్' లో భాగస్వామ్యులుగా చేరాలని కోరామని అందులో ఆంధ్రప్రదేశ్ నుంచి గీతం ఒకటని తెలిపారు.

(Contd... 2nd page)